స్నానఘాట్‌కు మరమ్మతులు

'ఈనాడు' కథనానికి స్పందన

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వశిష్ట గోదావరి వలందరరేవు(స్నానఘాట్)లో ఛైర్‌పర్సన్ కొత్తపల్లి శైలజజానకిరామ్ దంపతుల చొరవతో మరమ్మతులు చేశారు. 'ఈనాడు'లో మంగళవారం 'కష్టాల రేవులో.. కార్తీక స్నానం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఛైర్‌పర్సన్ దంపతులు స్పందించారు. స్వయంగా రేవును పరిశీలించారు. పురపాలక కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, డీఈ ఆర్.గంగావరప్రసాద్ తదితరులను అక్కడకు పిలిచి రేవులో బురద తొలగించాలని సూచించి స్వీయపర్యవేక్షణలో పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, వార్డు కౌన్సిలర్లు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ **ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)**
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 (క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1	**ఋణగ్రహీతలు/హామీదారులు:** మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీమతి వేగేశ్న అన్నపూర్ణ,** భర్త : వి. సూర్యనారాయణ రాజు, డి.నెం.26-10-1/2, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమగోదావరి - 534202. **హామీదారులు : 1. శ్రీమతి వేగేశ్న అన్నపూర్ణ,** భర్త : వి. సూర్యనారాయణరాజు, డి.నెం.3-173, గాంధీనగర్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, గణపవరం, పశ్చిమగోదావరి - 534198. **2. శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు,** తండ్రి : వి. సుబ్బరాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **3. శ్రీ వత్సవాయి సుబ్బరాజు,** తండ్రి : శ్రీ వి. వెంకటపతి రాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **డిమాండ్ నోటీసు తేది: 04-02-2023** బకాయి మొత్తం: **తేది.03-02-2023 నాటికి రూ.6,67,04,663/- + తేది.27.06.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది.07-11-2026** నాటికి **రూ.12,51,72,605/- + తేది.08.11.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).
2	**ఋణగ్రహీతలు/హామీదారులు:** మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు,** తండ్రి: వి.సుబ్బరాజు, డి.నెం.26-10-1/1, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమగోదావరి - 534202.. **హామీదారులు : 1. శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు,** తండ్రి : వి. సుబ్బరాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **2. శ్రీ వత్సవాయి లక్ష్మి సురేఖ,** భర్త : శ్రీ వి. శ్రీనివాస రాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి - 534204. **డిమాండ్ నోటీసు తేది: 04-02-2023** **బకాయి మొత్తం: తేది.03-02-2023 నాటికి రూ.6,60,91,734/- + తేది.27.06.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. **ప్రస్తుత బకాయి మొత్తం: తేది.07-11-2026** నాటికి **రూ.12,32,12,359/- + తేది.08.11.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

లాట్-1: మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్‌నకు తనఖా పెట్టిన ఆస్తులు: ఆస్తి-1: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం.26-10-1/2, ఆర్.ఎస్.నెం.90/1&8 లోని 484 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి: శ్రీ వి. వెంకటపతిరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.228/2017, తేది.19.01.2017, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.6347/2018, తేది.28.11.2018). హద్దులు: తూర్పు:** స్థలంలోకి దారి, **దక్షిణం:** వత్సవాయి శ్రీనివాసరాజు గారి స్థలం, **పడమర:** 40 అ॥ల మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రోడ్డు, **ఉత్తరం:** కానుమూరి అచ్యుత సాయి ప్రసాద రామరాజు గారి టిన్ షెడ్.
ఆస్తి-2 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, పాత డి.నెం.27-3-13, కొత్త డి.నెం.26-10-1/1, ఆర్.ఎస్.నెం.90/7&8 లోని 205 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి : శ్రీ వి. వెంకటపతిరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.6481/2005, తేది.22.10.2005, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.6347/2018, తేది.28.11.2018). హద్దులు: తూర్పు:** నల్లపరాజు ఝాన్సీ లక్ష్మీ బాయి గారి స్థలం, **దక్షిణం:** 6 అ॥ల వెడల్పు దారి, **పడమర:** రంకిరెడ్డి సుబ్బమ్మ మరియు ఇతరుల స్థలం, **ఉత్తరం:** అంగడాల శేష గిరిరావు గారి స్థలం.
ఆస్తి-3 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం.26-10-1/1, ఆర్.ఎస్.నెం.90/7&8 లోని 615 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : శ్రీ వి. సుబ్బరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.5019/2016, తేది.16.08.2016, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.6347/2018, తేది.28.11.2018). హద్దులు: తూర్పు:** ఈ ఆస్తినకు దారి, **దక్షిణం:** వి. శ్రీనివాసరాజు గారి స్థలం, **పడమర:** ముదునూరి మురళీ కృష్ణరాజు & ఇతరుల స్థలం, **ఉత్తరం:** వత్సవాయి సుబ్బరాజు గారి ఆస్తి.
మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టిన ఆస్తి : ఆస్తి-4 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం.26-10-1/2, ఆర్.ఎస్.నెం.90/1&8 లోని 484 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీమతి వత్సవాయి లక్ష్మి సురేఖ, భర్త : శ్రీ వి. శ్రీనివాసరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2924/2013, తేది.15.07.2013, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.1731/2022, తేది.28.02.2022). హద్దులు: తూర్పు:** సిద్ధాని భద్రయ్య & సన్స్ గారి ఆస్తి, **దక్షిణం:** హక్కుదారులకు సంబంధించిన ఆస్తి, **పడమర:** 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** చెరువు నాగేంద్ర మరియు ఇతరుల ఆస్తి.
పైన తెలిపిన ఆస్తి నెం.1, 2, 3 & 4ల మొత్తం విస్తీర్ణం 1788 చ॥గ॥లకు హద్దులు : ఉత్తరం : కనుమూరి అచ్యుత సాయి ప్రసాద్ రామరాజు గారి షెడ్, చెరువు నాగేంద్ర, వేమవరపు వెంకట నారాయణమ్మ, అంగడాల శేషగిరి రావు గార్లకు చెందిన స్థలం, **దక్షిణం:** 6" దారి మరియు హక్కుదారుని ఆస్తి, **తూర్పు :** ఝాన్సీ లక్ష్మీబాయి, సిద్ధాని భద్రయ్య సన్స్‌నకు చెందిన స్థలం, ఈ స్థలమునకు చెందిన దారి, **పడమర :** 40 అ॥ల మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.4,47,00,000/- ధరావత్తు : రూ.44,70,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

గమనిక : పైన పేర్కొన్న 4 ఆస్తులన్నీ ఒకే లాట్ గా మాత్రమే విక్రయించబడతాయి
(ఆస్తి నెం.1,2&3 లు మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్ వారు తనఖా పెట్టినారు మరియు ఆస్తి నెం.4 మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్ వారు తనఖా పెట్టినారు. ఆస్తి నెం.4కు నేరుగా మార్గం లేదు మరియు ఆస్తి నెం.1 నుండి 4 ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. అందుకే పై 4 ఆస్తులు ఒకే లాట్‌గా విక్రయించబడతాయి)

లాట్-2: మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టిన ఆస్తి : ఆస్తి-5 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, భీమవరం ఎస్ఆర్ఓ పరిధి, రామాలయం దగ్గర, సమీప డి.నెం.26-10-1, ఆర్.ఎస్.నెం.90/2 లోని 459.80 చ॥గ॥ల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి **శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : వి. సుబ్బరాజు గారికి చెందినది. (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3580/2014, తేది.03.09.2014, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.1731/2022, తేది.28.02.2022). హద్దులు: తూర్పు:** వేగేశ్న వెంకట రామ కృష్ణ సుబ్బరాజు గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపాలిటీ రోడ్డు, **పడమర:** వెలగల నాగిరెడ్డి మరియు ఇతరుల యొక్క ప్రహరీ గోడ, **ఉత్తరం:** వత్సవాయి సుబ్బరాజు గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ.1,39,00,000/- ధరావత్తు : రూ.13,90,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

గమనిక : పైన తెలిపిన ఆస్తి నెం.5 మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టినారు.

ఇ-వేలం తేదీ : 27-11-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-11-2026 నుండి 26-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు


గమనిక : ఋణగ్రహీత SA No.386/2026 దాఖలు చేసినారు. అయితే, ఇప్పటి వరకు స్టే లేదు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) బిడ్డర్లు గమనించవలసినది ఏమనగా, వేలంలో పాల్గొనే వ్యక్తి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన తర్వాత, డెట్ రికవరీ ట్రిబ్యునల్ **(DRT)** / అప్పెలేట్ ట్రిబ్యునల్ **(DRAT)** / హై కోర్టు / సుప్రీం కోర్టు నుండి ఈ విషయంలో మంజూరు చేయబడిన స్టే / స్టేటస్ కో కారణంగా బ్యాంకుకు పంపిన వేలం విక్రయ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని / రిఫండ్ చేయాలని కోరే తదుపరి క్లెయిమ్ ఏదీ బ్యాంక్ ద్వారా స్వీకరించబడదు. విక్రయ ప్రక్రియను పూర్తి చేయడానికి మరియు పరిష్కారం కోసం బ్యాంక్ సంబంధిత వేదికలలో దీనిని తగిన విధంగా సూచిస్తుంది.
3) విజయవంతమైన బిడ్డర్ ఆస్తిని తన పేరిట బదిలీ చేయడం కోసం అయ్యే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, రుసుములు, **GST** మొదలైన అన్నీ అవసరమైన ఖర్చులను భరించాలి.
4) బకాయి ఉన్న విద్యుత్ ఛార్జీలు, నీటి కనెక్షన్ ఛార్జీలు, మునిసిపల్ పన్నులు, ఇతర భూమి మరియు భవన పన్నులు, సొసైటీ ఛార్జీలు, రుసుములు, **GST** మొదలైన అన్నీ చట్టబద్ధమైన / చట్టబద్ధం కాని బకాయిలను ఎవరికైనా చెల్లించడం అనేది కేవలం విజయవంతమైన బిడ్డర్ యొక్క ఏకైక బాధ్యత మాత్రమే.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ **https://baanknet.com** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

తేది: 07-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్తిక కాంతుల్లో పంచారామం



భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తికమాసోత్సవాల్లో భాగంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారు జామున స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పార్వతి, అన్నపూర్ణమ్మలకు సహస్ర నామ కుంకుమార్చనలు చేశారు. చంద్ర పుష్కరిణి ఘాట్ వద్ద మహిళలు కార్తిక దీపాలు వెలిగించారు. సాయంత్రం స్వామిని వెండి ఆభరణాలతో నేత్రపర్వంగా అలంకరించారు. సుమారు 3,500 మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. దర్శనం, ప్రసాదం టికెట్ల విక్రయాలు, నిత్యాన్నదాన విరాళాల రూపేణా మొత్తం రూ.59,490 ఆదాయం వచ్చినట్లు ఆలయాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ చింతలపాటి బంగార్రాజు, సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆర్‌జేసీ పరిశీలన.. ఆలయంలో కార్తికమాస ఏర్పాట్లను దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ వి.త్రినాథరావు మంగళవారం పరిశీలించారు. దర్శన వరుసల ఏర్పాటుపై సిబ్బందికి సూచనలిచ్చారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు సులువుగా ఆలయానికి చేరుకునేలా పట్టణ ప్రధాన కూడళ్లలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

రోలర్, ఇన్‌లైన్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

తణుకు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) ఆధ్వర్యంలో 38వ అంతర్ జిల్లా రోలర్, ఇన్‌లైన్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలను మంగళవారం స్థానిక మాంటిస్సోరీ పాఠశాల ఆవరణలో డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు ప్రారంభించారు. పశ్చిమ, తూర్పు గోదావరి, కృష్ణా, విశాఖపట్నం, నెల్లూరు, గుంటూరు జిల్లాల నుంచి 250 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లోని పోటీల్లో పాల్గొన్నారని, మరో రెండు రోజులు ఈ పోటీలు కొనసాగుతాయని తెలిపారు. పట్టణ ఎస్సై సత్యనారాయణ, పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.జ్ఞానమంజరి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.నాగేంద్ర ఫణిసిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

విన్యాసాలు.. అదరహో



భీమవరంలోని చింతలపాటి బాపిరాజు పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన అంతర్ జిల్లాల మల్లఖంబ్ పోటీల్లో పలు జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కొయ్య స్తంభం పలు ఆసనాలతో అబ్బురపరిచారు. ఇలా పిరమిడ్ ఆకృతిలో ఒదిగి అలరించారు.

రోప్ మల్లఖంబ్‌లో బాలికలు సత్తాచాటారు. తాడు ఆధారంగా గాలిలో వేలాడుతూ క్షణాల్లో పలు ఆసనాలు వేస్తూ అబ్బురపరిచారు.



- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

JOBS

భారత్ ఇంజినీరింగ్ పవరుపేట ఏలూరు నందు కంప్యూటర్ అకౌంటెంట్‌గా చేయుటకు 25-35 వయస్సు గల స్త్రీ అభ్యర్థులు కావలెను. లోకల్ వారు మాత్రమే. ✆ 93983 12369

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు కనీసం 1 సం॥ అనుభవం కలిగిన 10 వతరగతి అర్హత గల సెక్యూరిటీగార్డులు, ఇంటర్‌మీడియెట్ అర్హత గల సూపర్‌వైజర్లు కావలెను. సెక్యూరిటిగార్డుకు రూ. 14000/- & సూపర్‌వైజర్‌కు రూ. 15000/- జీతం ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించగలరు. ✆ 8886519121, 7981571333.

క్యూరోష్యూర్ హోమ్‌కేర్, దిల్‌సుఖ్‌నగర్. వృద్ధులను చూసుకోవడానికి 24 గం.లు ఉండే కేర్‌టేకర్ కావలెను. ఉచిత భోజనం & వసతి కల్పించబడును. జీతం: 15,000-30,000. ✆ 9666796641.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

నాలుగో జన్మదిన శుభాకాంక్షలు



మా ముద్దుల మనుమరాలు
చి॥ కన్నిక కృతిసాయి కి
నాలుగో జన్మదిన శుభాకాంక్షలు.
నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో గడపాలని మనసారా ఆశీర్వదిస్తూ...
ముత్తాత: బంగారు సూర్యనారాయణ
ముదిమామ: బంగారు శివలక్ష్మి
Ex ZPTC., Ex. మున్సిపల్ ఛైర్మన్
తాతయ్య: రాజాన సత్యనారాయణ
ఛైర్మన్: శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం
అమ్మమ్మ: వెంకట రామలక్ష్మి, జంగారెడ్డిగూడెం
తాతయ్య: లింగాల శ్రీనివాసరావు
నానమ్మ: కోటేశ్వరమ్మ, విజయవాడ
చిన్నతాతయ్య, నానమ్మ:
K. ప్రవీణ్ - నాగమణి
పిన్ని: అన్విత, USA
తండ్రి: డా॥ సాయికృష్ణ లింగాల
తల్లి: డా॥ హిమబిందు, VJY
బాబాయి, పిన్ని: రాజు - విజయలక్ష్మి
తమ్ముడు: లోక్ రుద్రాన్షరాజ్
పెదనాన్న, పెద్దమ్మ: దివ్యతేజ - శారద
అన్నయ్య: నిత్విక్ శ్రీసాయి, USA
మావయ్య: రాజాన కిరణ్‌రామ్‌కుమార్
స్టాఫ్: సూర్య ఎలక్ట్రానిక్స్ & సూర్య కిరణ్ ఫంక్షన్ హాల్, జంగారెడ్డిగూడెం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

పశు పోషకులను ఆదుకుంటాం: కలెక్టర్



పాడి రైతులకు దాణా పంపిణీ చేస్తున్న నాగరాణి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: అర్బన్, మురసు తుపాను కారణంగా నష్టపోయిన పాడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ సీహెచ్ నాగరాణి అన్నారు. నరసాపురం మండలం తూర్పుతాళ్ళులో రైతు భరోసా కేంద్రంలో మంగళవారం 309 మంది పాడి రైతులకు పశువుల దాణాను ఆమె పంపిణీ చేశారు. తుపాను ప్రభావం వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో పాడి యజమానులకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఆర్.కోటిలింగరాజు, ఉపసంచాలకులు పి.సుబ్రహ్మణ్యం, ఆర్డీవో దాసిరాజు, తహసీల్దార్ ఇ.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రబీ విత్తనాలు సిద్ధం చేయండి..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రబీ పంటకు అవసరమైన విత్తనాలను సిద్ధం చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, జలవనరుల శాఖల అధికారులతో ఆమె మంగళవారం సమావేశం నిర్వహించారు. తుపానుల ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రబీ పంటకు అవసరమైన ఎంటీయూ 1120 రకం విత్తనాలను ఈ నెల 15వ తేదీలోగా అందుబాటులో ఉంచాలన్నారు. దెబ్బతిన్న పంటకు సంబంధించి కోత ప్రయోగాలను వేగవంతం చేసి రైతులకు బీమా పరిహారం దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 254 పంట కోత ప్రయోగాలు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 18 గ్రామాల్లో మాత్రమే పూర్తయ్యాయన్నారు. సమావేశంలో జేసీ కె.ఆర్.కల్పశ్రీ, డీఆర్వో పి.గ్లోరియా, జిల్లా వ్యవసాయాధికారి సునీత, సీపీవో శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.25 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

చీరకు దీపం అంటుకుని.. చికిత్స పొందుతూ గృహిణి మృతి

మలక్‌పేట, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చీరకు దీపం అంటుకుని తీవ్రంగా కాలిన గాయాలకు చికిత్స పొందుతున్న గృహిణి మంగళవారం మృతి చెందింది. ఈ ఘటన దీపావళి రోజు సైదాబాద్ ఠాణా పరిధిలో జరిగింది. ఐఎస్ సదన్ డివిజన్ పరిధి లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీసాయి రెసిడెన్సీ అపార్టుమెంటులో పాలకొల్లు ప్రాంతానికి చెందిన వీవీ ఫణికుమార్, రేణుకశ్రీ (64) దంపతులు నివసిస్తున్నారు. దీపావళి రోజు రాత్రి 10 గంటలకు ఇదే అపార్టుమెంటులో ఉంటున్న చిన్నమ్మ సత్యవతికి ప్రసాదం ఇచ్చేందుకు రేణుకశ్రీ వెళ్లారు. కాలింగ్ బెల్ కొడుతున్న క్రమంలో వెలుగుతున్న ప్రమిద ఆమె ధరించిన చీరకు అంటుకుంది. 60-70 శాతం కాలిన గాయాలకు చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె సోదరుడు ఎస్ ఎస్ తిరుపతిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరిలోకి దూకి యువకుడి.. యలమంచిలి, న్యూస్‌టుడే: గోదావరి వంతెనపై నుంచి నదిలోకి దూకి యువకుడు గల్లంతయిన సంఘటన యలమంచిలి మండలం చించినాడలో సోమవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరానికి చెందిన ఎం.తేజస్విరాజు(35) తన స్నేహితుడుతో కలిసి కారులో చించినాడ వంతెనపైకి వచ్చారు. స్నేహితుడికి ఫోన్ రావడంతో ఆయన కారులో కూర్చుని ఫోన్ మాట్లాడుతుండగా కిందికి దిగిన తేజస్విరాజు ఎంతసేపటికి కారులోకి రాకపోవడంతో అనుమానం వచ్చిన స్నేహితుడు బయటకు వచ్చి చూడగా అతడు కనబడలేదు. ఎటైనా వెళ్లిపోయాడా లేక గోదావరిలోకి దూకి గల్లంతయ్యాడా అనే సందిగ్ధంలో కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చించినాడ గోదావరి తీరంలో గాలించగా తేజస్విరాజు మృతదేహం ఆచూకి మంగళవారం గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల తోనే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
వెబ్‌సైట్ : https://www.shriramfinance.in/auction
కార్యాలయం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణనగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034, మరియు బ్రాంచ్ ఆఫీస్: గుంటూరు-1.

శ్రీ ఐలా వెంకటేష్ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **04-04-2026వ** తేదీన జారీ చేసిన విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యూ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ ఋణ విముక్తి హక్కు వినియోగించుటలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడినది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-ఋణ గ్రహీతలకు సమాచారం అందించడమైనది.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించబడిన స్థిరాస్తులు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అలా", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అది"** ప్రాతిపదికన **ది.09-12-2026 వ** తేదీన ఉ॥ 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకూ విక్రయించబడును. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిని రాబట్టుకొనుటకు గానూ **ది.27-10-2025** నాటికి బకాయి **రూ.46,51,071/- (అక్షరాల నలభైఆరు లక్షల యాభై ఒక్క వేల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు **ది.28-10-2025** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మరియు ఇతరు ఋసుములు వసూలు కోసం ఈ విక్రయం జరుగుతుంది. దీనికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు/హామీదారులకు **తేది.27-10-2025** డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

అగ్రిమెంట్ నెం. GUNBRTF1904300009

ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా:
1) ఐలా వెంకటేష్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం.22-4-17/1, భారత్‌పేట 4వ లైను, నాయుడుపేట, గుంటూరు-522002, **మరొక చిరునామా:** డోర్ నెం.7-201, పాలమూరు, పెనుమంత్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
2) చెల్లంగి అలేఖ్య, భర్త: ఐలా వెంకటేష్, వయస్సు: 35 సం॥లు, హిందు, హౌస్‌వైఫ్, నివాసం: డోర్ నెం.7-201, పాలమూరు, పెనుమంత్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
3) ఐలా సత్యనారాయణ, తండ్రి : వెంకన్న, వయస్సు: 73 సం॥లు, హిందు, బిజినెస్, నివాసం: డోర్ నెం.7-201, పాలమూరు, పెనుమంత్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
4) లక్ష్మీరాజు విజయ హనుమాన్, తండ్రి: శ్రీనివాసరావు, వయస్సు: 41 సం॥లు, హిందు, బిజినెస్, నివాసం: డి.నెం.7-16-1811, రవింద్రనాథ్ ఠాగూర్ విగ్రహం దగ్గర, 8/1 శ్రీనగర్, గుంటూరు సిటి, గుంటూరు జిల్లా.
స్థిరాస్తి వివరణ: (శ్రీ ఐలా వెంకటేష్ గారికి చెందిన ఆస్తి): గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, వెంగళాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, అంకిరెడ్డిపాలెం యొక్క కుగ్రామం, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం.968/1 నందలి మొత్తం ఎ.0.35 సెంట్లలోని 484 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం నుండి 105.77 చ॥గ॥లు (అమ్మబడినది) మరియు 106.25 చ॥గ॥లు (దారి కోసం వదిలివేయబడినది) మినహాయించగా మిగిలిన తూర్పువైపున గల 271.44 చ॥గ॥లు లేదా 226.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం డోర్ నెం.18-162 దగ్గర కలదు. **దీనికి హద్దులు : తూర్పు:** జానాపురపు వీరయ్య యొక్క ఆస్తి-87.5 అ॥లు, **దక్షిణం:** వేసరాజు ఆది లక్ష్మమ్మ యొక్క ఆస్తి-26 అ॥లు, **పడమర:** కోన శ్రీనివాసరావు యొక్క స్థలం-87 అ॥లు, **ఉత్తరం:** రోడ్డు-30 అ॥లు.
పైన తెలిపిన హద్దుల మధ్య 271.44 చ॥గ॥లు లేదా 226.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే.
(ఈ ఆస్తి నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లోని దస్తావేజు నెం.7730/2018కి అనుబంధంగా ఉంటుంది.) **పూర్వ భారములు, ఏవైనా : ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.యం.డి. మొత్తం	ఇ.యం.డి. చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.యం.డి. చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది
GUNBRTF1904300009	రూ. 22,26,147/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవైఆరు వేల నూట నలభైఏడు రూపాయలు మాత్రమే)	రూ.2,22,615/- (అక్షరాల రెండు లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే) (రిజర్వు ధరలో 10%)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డి.డి. రూపంలో చెల్లించగలరు.	రూ.10,000/-	09-12-2026	08-12-2026	07-12-2026
				సంప్రదించవలసిన వ్యక్తులు : యం. కాశి వీరాంజనేయులు, (9885888929), డి. శ్రీనివాసరావు (9959516668)			

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి **శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్‌నెం.9833922941,** మెయిల్ ఐడి: **gaurav.n@samil.in** నందు సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా వివరాల కోసం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, శ్రీ ఎం.కాశీ వీరాంజనేయులు, ఫోన్: 9885888929** నందు ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును.
మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్: (**https://eauctions.Samil.in/home**)ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరములకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.
గమనిక: ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీ నాటి పేరు మార్పును అనుసరించి ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : గుంటూరు, తేది: 09-11-2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 98482 49289, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ **శ్రీ మహేశ్వరి కోకోనట్ కంపెనీ,** ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : **శ్రీ బసవ శ్రీనివాసరావు,** డి.నెం.1-143, మెయిన్ రోడ్డు, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. మెస్సర్స్ **శ్రీ మహేశ్వరి కోకోనట్ కంపెనీ,** ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : **శ్రీమతి బసవ శారద,** డి.నెం.1-143, మెయిన్ రోడ్డు, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. **శ్రీమతి అడబాల నాగవేణి (శ్రీ కేశవరావు (మరణించినారు) యొక్క లీగల్ వారసురాలు),** భర్త : రామకృష్ణ, డి.నెం.1-32/1డి, శివాలయం వీధి, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. **వేరొక చిరునామా: శ్రీమతి అడబాల నాగవేణి (శ్రీ కేశవరావు (మరణించినారు) యొక్క లీగల్ వారసురాలు),** భర్త : రామకృష్ణ, యలమంచిలి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534268. **శ్రీమతి ఉమ్మిడి సూర్య వరలక్ష్మీ (శ్రీ కేశవరావు (మరణించినారు) యొక్క లీగల్ వారసురాలు),** భర్త : వెంకట సత్యనారాయణ, డి.నెం.1-32/1డి, శివాలయం వీధి, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. **వేరొక చిరునామా: శ్రీమతి ఉమ్మిడి సూర్య వరలక్ష్మీ (శ్రీ కేశవరావు (మరణించినారు) యొక్క లీగల్ వారసురాలు),** భర్త : వెంకట సత్యనారాయణ, ముక్కామల, పెరవలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా - 534330. **శ్రీ బసవ శ్రీనివాసరావు (శ్రీ కేశవరావు (మరణించినారు) యొక్క లీగల్ వారసుడు),** డి.నెం.1-32/1డి, శివాలయం వీధి, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. **శ్రీ బసవ శంకరరావు (శ్రీ కేశవరావు (మరణించినారు) యొక్క లీగల్ వారసుడు),** డి.నెం.1-32/1డి, శివాలయం వీధి, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. **శ్రీమతి బసవ అనంత లక్ష్మీ (హామీదారు),** భర్త : బసవ శంకరరావు, డి.నెం.1-32/1డి, శివాలయం వీధి, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. **శ్రీ బసవ శబరీనాథ్ కేశవ (హామీదారు),** తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.1-32/1డి, శివాలయం వీధి, కన్నయ్య కుముదవల్లి, ఇరగవరం, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534328. వారు **తేది.30-05-2024 నాటి డిమాండ్ నోటీసు** ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తము **తేది.29-05-2024** నాటికి **రూ.1,79,94,167/-** (అక్షరాల ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల నూట అరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు ప్రస్తుత **బకాయి మొత్తము తేది.07.11.2026 నాటికి రూ.2,84,69,538/-** (అక్షరాల రెండు కోట్ల ఎనభై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది: 08.11.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచేతే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది.30-11-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.
బిడ్డర్లు వేలం తేదీకి ముందే **https://baanknet.com/eauction-psb/x-login** లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 30-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.1718/2009, తేది.20.06.2009 ప్రకారం **శ్రీ బసవ శబరీనాథ్ కేశవ, తండ్రి : బసవ శ్రీనివాస రావు గారిచేతే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : షెడ్యూలు-ఎ:** ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, కన్నయ్య కుముదవల్లి గ్రామం, ఆర్. ఎస్.నెం.65/7, డి.నెం.3-3 వద్ద 266.50 చ॥గ॥ల విస్తీర్ణంలో క్రింది & మొదటి అంతస్తులతో కూడిన నివాస ఆర్‌సిసి భవనం రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.1718/2009, తేది.20.06.2009 ప్రకారం శ్రీ బసవ శబరీనాథ్ కేశవ, తండ్రి : బసవ శ్రీనివాసరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** బసవ కేశవరావు & ఇతరుల ఆస్తి, **దక్షిణం:** బసవ వెంకట స్వామి గారి ఆస్తి, **పడమర:** పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** బసవ కేశవరావు & ఇతరుల ఆస్తి. **షెడ్యూలు-బి:**పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, కన్నయ్య కుముదవల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.106/1, డి.నెం.2-1/ఎ వద్ద గల నివాస ఖాళీ స్థలం. విస్తీర్ణం : 532.50 చ॥గ॥లు **శ్రీ బసవ శబరీనాథ్ కేశవ, తండ్రి : బసవ శ్రీనివాసరావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం. 1718/2009, తేది.20.06.2009 ప్రకారం). హద్దులు: తూర్పు :** ఉమ్మడి లేన్, **దక్షిణం :** బసవ శంకరరావు & అనంతలక్ష్మి గార్ల ఆస్తి, **పడమర :** జడ్డు ఫ్యామిలీ ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు. పశ్చిమగోదావరి జిల్లా, సజ్జాపురం ఎస్.ఆర్.ఓ, ఇరగవరం మండలం, కన్నయ్య కుముదవల్లి గ్రామం వద్ద సమీప డి.నెం.3-3 మరియు 2-1ఎ లోని మొత్తం విస్తీర్ణం 799 చ॥గ॥లు. (భవనం & ఖాళీ స్థలం) సెటిల్‌మెంట్ డీడ్ నెం.1718/2009, తేది.20.06.2009 ప్రకారం శ్రీ బసవ శబరీనాథ్ కేశవ, తండ్రి: బసవ శ్రీనివాసరావు గారి పేరున కలదు.	88,00,000/-	8,80,000/-	10,000/-	12-11-2026 నుండి 27-11-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (జంఝాటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను లేదా **CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.98482 49289** వారిని సంప్రదించవచ్చును.
ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.
గమనిక : **ఏదైనా వివాదం తలెత్తితే ఆంగ్ల అనువాదమే చెల్లుబాటు అవుతుంది.**

తేది:07-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా